www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
28 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## అంగన్వాడీలను ఆగం చేస్తే ఊరుకోం

అంగన్వాడీలు తాము చేస్తున్న కష్టానికి న్యాయంగా తమ హక్కు అడిగితే ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిందని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

3



కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై

## గ్రామగ్రామాన "ఆలుగడ్డ"ప్రచారం.

- 400 వాహనాలతో అన్ని గ్రామాల్లో ఒకే రోజు వినూత్న ప్రచారం
- భారీ ఎత్తున కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం

3



## మంత్రి పేరుతో భూకబ్జాలు

- అధికారుల కళ్ళు కప్పి 22 గజాల స్థలం కబ్జా
- కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

5

## బీసీ నేతకు అడ్డుపడే..
## నలుగురు రెడ్ల బలమెంత?

ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌ను గట్టెక్కించగలుగుతారా?


- సుధీర్‌రెడ్డిని ఎదుర్కొనే చరిష్మా వీరిలో ఎవరికి ఉంది?
- ఢిల్లీలో కలిసినంత ఈజీగా గల్లీ వరకు కలిసుంటరా?
- దేవిరెడ్డి' మైండ్‌గేమ్‌లో పావులనే వార్తలు నిజం చేస్తారా?
- మాజీ ఎంపీ మధుయాష్కీకి కలిసి వచ్చే అంశాలేంటి?

2



# కొండా లక్ష్మణ్ బాపూజీకి
# నీలం మధు నివాళి






**పటాన్ చెరు-విశాలభారతి :**

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఎంఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ నివాళులర్పించారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని నీలం మధు కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నీలం మధు ముదిరాజ్ పూల మాలేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలి పెట్టిన పోరాట పటిమ గలిగిన వ్యక్తి అని కొనియాడారు.

కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేశ్, రాజ్ కుమార్, నాయకులు శ్రీనివాస్, సురేష్, శ్రీను, రాము రెడ్డి, కిషోర్, ప్రవీన్, జంగయ్య, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**గణనాథునికి నీలం మధు పూజలు..**

ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ గణనాథునికి పూజలు నిర్వహించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధి లోని ఈదుల నాగులపల్లిలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘల సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు

- మన ఊరు మన బడి ద్వారా విప్లవాత్మక మార్పులు
- గ్రామాల మధ్య అనుసంధాన బ్రిడ్జిలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.3 కోట్ల 56 లక్షల విలువైన పనులకు ప్రారంభోత్సవం

3

## కేటీఆర్ మాట్లాడితే
## దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది..

- దేశ ప్రధాని పాలమూరుకు వస్తే తప్పా..?
- మోదీ అంటే "కేటీఆర్" కు అంత భయమెందుకు..?
- బిజెపి రాష్ట్ర యువ నాయకుడు ఏపీ మిథున్ రెడ్డి ఆగ్రహం



**షాద్ నగర్,విశాలభారతి:**కల్వకుంట్ల కుటుంబానికి అసహనం ఎక్కువైందని, ఒక దేశ ప్రధాని మోడీ పాలమూరు జిల్లాకు వస్తానంటే మంత్రి కేటీఆర్ కు అంత భయం ఎందుకో ప్రజలకు అర్థం అవుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏపీ మిథున్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఒక్క గ్రూప్ వన్ పరీక్ష కూడా

..మిగతా |3| లో



# బీసీ నేతకు అడ్డుపడే.. నలుగురు రెడ్ల బలమెంత?









**రాష్ట్రంలోనే ఎక్కువ ఓటర్లు ఉన్న నియోజకవర్గం ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌రాజకీయం రసవత్తరంగా మారింది. కాంగ్రెస్‌ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టు రేపో మాపో వెలువడనున్న నేపథ్యంలో టికెట్‌ఎవరికి వస్తుంది? పోటీలో ఉన్న ఆశావహుల్లో ఎవరి సత్తా ఎంత అన్న చర్చ జోరుగా సాగుతోంది. ఆశావహుల్లో నలుగురు రెడ్డి సామాజిక వర్గం నాయకులు, ఒక బీసీ సీనియర్‌నేత టికెట్‌కోసం హోరాహోరీగా పోటీ పడుతున్నారు. అయితే కాంగ్రెస్‌పార్టీ జాతీయ స్థాయిలో పట్టుతో పాటు 2 సార్లు ఎంపీగా పనిచేసిన బీసీ నేతకు అవకాశమిస్తే గెలుపు పక్కా అంటూ క్యాడర్ సంకేతాలిస్తుండగా, టికెట్‌తమలో ఎవరికో ఒకరికి ఇచ్చినా పర్వాలేదు.. బీసీ నేతకు ఇవ్వొద్దని నలుగురు రెడ్డి నేతలు పట్టుపట్టడం హాట్‌టాఫిక్‌గా మారింది. అయితే అసలు నియోజకవర్గంలో ఈ నలుగురు రెడ్ల బలమెంత? సీనియర్‌లీడర్, సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఎదుర్కొనే చరిష్మా వీరికి ఉందా? ఇంతకాలం ఉప్పు నిప్పుగా ఉన్న కార్పొరేటర్‌స్థాయి లీడర్లు నలుగురు ఒక్కటైనా.. ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌ను గట్టెక్కించగలుగుతారా? లేక స్థానికులు ఆరోపిస్తున్నట్లు అంతా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మైండ్‌గేమ్‌లో వీరు పావులేనా? అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇలా నియోజకవర్గంలోని పలు అంశాలపై 'విశాల భారతి' స్పెషల్‌స్టోరీ..**

- **ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌ను గట్టెక్కించగలుగుతారా?**
- **సుధీర్‌రెడ్డిని ఎదుర్కొనే చరిష్మా వీరిలో ఎవరికి ఉంది?**
- **ఢిల్లీలో కలిసినంత ఈజీగా గల్లీ వరకు కలిసుంటరా?**
- **'దేవిరెడ్డి' మైండ్‌గేమ్‌లో పావులనే వార్తలు నిజం చేస్తారా?**
- **మాజీ ఎంపీ మధుయాష్కీకి కలిసి వచ్చే అంశాలేంటి?**

**విశాల భారతి, ఎల్బీనగర్:**

'తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఇంకా కొలిక్కి రాలేదు. అన్ని నియోజక వర్గాల్లో ఆశావహుల్ని వడపోసి ఫైనల్‌లిస్ట్‌ను ఏఐసీసీకి పంపాం. నెలాఖరులోగా అభ్యర్థుల్ని ప్రకటిస్తాం'. అని పార్టీ పెద్దలు చెప్తున్నారు. బీసీ ఓటర్లు అత్యధికంగా ఉండే ఎల్బీ నగర్‌లో ఈ సారి పోటీ చేస్తానని మాజీ ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ టికెట్‌కోసం పీసీసీకి దరఖాస్తు చేసుకున్నారు. అయితే మధుయాష్కీ అప్లై చేసుకోవడంపై రగడ కొనసాగుతోంది. ఆయన రాకను వ్యతిరేకిస్తూ స్థానిక రెడ్డి లీడర్లు 3 వారాల కింద గాంధీ భవన్ వద్ద మధుయాష్కీకి వ్యతిరేకంగా పోస్టర్లు వేశారు. ఈ పోస్టర్లపై ఆయన తీవ్రంగా స్పందించారు. 'తనపై వెలిసిన పోస్టర్ల వెనుక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హస్తం ఉంది. సుధీర్ రెడ్డి ఎంగిలి మెతుకులకు ఆశపడేవారు ఇలాంటి కుట్రలు చేస్తున్నారు. పార్టీలోని కోవర్టుల సంగతి తేలుస్తాం' అని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యాష్కీకి టికెట్ ఇవ్వొద్దంటూ ఎల్బీ నగర్ కాంగ్రెస్ నేతలు మల్ రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మిద్దెల జితేందర్, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలను కలిశారు. తమలో ఎవరికో ఒకరికి ఇవ్వాలని కోరారు. అయితే వీరిలో ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించే సత్తా ఉన్న లీడర్ ఎవరు? అంటే నియోజకవర్గ ప్రజలు ఎవరికీ సుధీర్‌రెడ్డిని ఎదుర్కొనే సీన్‌లేదని, మధుయాష్కీ అయితేనే గెలుపు ఖాయమనే వాదనలు వినిపిస్తున్నాయి. అయినా సరే నలుగురు రెడ్ల బలాబలాలు ఒక్కసారి పరిశీలిస్తే..

**మధుయాష్కీగౌడ్ అయితేనే పార్టీకి గెలుపు అవకాశాలు..!**

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్‌నగర్ తన స్వస్థలమని, పాఠశాల విద్య కూడా ఇక్కడేనంటూ మధుయాష్కీ గౌడ్‌చెప్తున్నారు. ఆయన కొన్నేండ్లుగా కొన్ని కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. అది అలా ఉంచితే .. మధుయాష్కీకి టికెట్ ఇస్తే.. ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ బలహీనమై.. 'హస్తం' బలోపేతమవ్వడం ఖాయమనే వార్తలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పార్టీలు, వర్గాలు నాయకుల గెలుపోటములను పరిశీలిస్తే.. పలు సంచలనాలు కనిపిస్తున్నాయి. 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్లను పరిశీలిస్తే.. 2014లో తన గెలుపు నల్లేరు మీద నడకేనని చెప్పిన సుధీర్‌రెడ్డి ఘోరంగా ఓడిపోయారు. ఎలాంటి అంచనాలు



లేకుండా టీడీపీ నుంచి బరిలోకి దిగిన బీసీ నేత ఆర్. కృష్ణయ్య విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ విజయం సాధించారు. అదే విధంగా బీఆర్‌ఎస్‌నుంచి బరిలో దిగిన మరో బీసీ నేత రామ్మోహన్‌గౌడ్ మంచి ఓట్ల శాతంతో రెండో స్థానంలో నిలిచారు. ఇక్కడ ఇద్దరు బీసీ నేతలు ఫస్ట్ , సెకండ్‌ప్లేస్‌లో నిలవగా సుధీర్ రెడ్డి మూడో స్థానంలో నిలవడం గమనార్హం.

అయితే మధుయాష్కీ బీసీల బలమైన నేతగా ఉండడంతో పాటు, మంచి వాగ్ధాటి, సుధీర్ రెడ్డికి దీటైన నేతగా పేరుంది. ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు షురూ చేశారు. చాపకింద నీరులా తన పని తాను చేసుకుంటూ పోతున్నారు. ఎల్బీనగర్‌బీఆర్ఎస్‌పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బీసీ నేతలను కాంగ్రెస్‌పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కాంగ్రెస్‌క్యాడర్ సుధీర్‌రెడ్డి ప్రలోభాలకు లొంగి వెళ్లకుండా చెక్‌పెడుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎంతో సీనియర్‌అయిన బల్దియా మాజీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ వజీర్‌ప్రకాశ్‌గౌడ్‌ను పార్టీలో చేర్చుకున్నారు. పార్టీల కతీతంగా స్థానిక బీసీ నేతలను ఏకం చేసి సుధీర్‌రెడ్డిని ఇరకాటంలో పడేసేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. అధికార పార్టీ దూకుడును డైల్యూట్ చేసేలా మధుయాష్కీ స్కెచ్‌వేసినట్లు సమాచారం. అయితే కాంగ్రెస్‌పార్టీలో జాతీయ రాజకీయాలతో పాటు, ఎంపీగా ఎంతో రాజకీయ అనుభవం ఉన్న మధుయాష్కీ వస్తే తనకు ప్రమాదంగా భావిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎలాగైనా ఎల్బీనగర్‌కు రానివ్వొద్దని డిసైడ్ అయ్యారట. ఆయన మైండ్‌గేమ్‌లో భాగంగా కాంగ్రెస్‌పార్టీలో కొందరు కోవర్టులను కూడా రంగంలోకి దింపినట్లు చర్చ జరుగుతోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో తన సన్నిహితుడైన సుధీర్‌రెడ్డి చెడుగుడుకు మధుయాష్కీ ఎలా విరుగుడు చూపిస్తారో చూడాలి. స్థానిక ద్వితీయ శ్రేణి కాంగ్రెస్‌లీడర్లు కూడా ఏదేమైనా బీసీ కార్డుతో మధుయాష్కీ రంగంలోకి దిగితేనే సుధీర్‌రెడ్డిని ఓడించ వచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**మల్‌రెడ్డి రాంరెడ్డి పార్టీకి విధేయుడే.. అయినా ప్రజాసంబంధాలు తక్కువ..**

హయత్‌నగర్ ప్రాంతానికి చెందిన మల్‌రెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ లీడర్‌అయినా.. ప్రజా సంబంధాలు తక్కువ అనే పేరుంది. దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరిన తర్వాత ఎల్బీనగర్‌నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు మల్‌రెడ్డి రాంరెడ్డికి దక్కాయి. ఆయన 2001లో హయత్‌నగర్ ఎంపీపీగా పనిచేశారు. వారి సతీమణి మల్‌రెడ్డి అనురాధ ప్రస్తుతం తుర్కయంజాల్ మున్సిపల్‌చైర్‌పర్సన్‌గా పనిచేస్తున్నారు. అయితే రాంరెడ్డి బల్దియా ఎన్నికల సమయంలో నియోజక వర్గంలో యాక్టీవ్‌గా తిరిగి ప్రచారం చేసినా.. రచ్చబండ లాంటి కార్యక్రమాలు నిర్వహించినా.. పార్టీ అభ్యర్థులను గెలిపించలేకపోయారనే పేరుంది. నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేయడంలో కూడా విఫలమయ్యారని, ఇంతకాలం ఇప్పుడు స్థానికత పేరుతో ఒక్కటైన నేతలతో సక్కిడి లేదనే వార్తలు ఉన్నాయి. అందులోనూ కొన్ని ప్రాంతాలకే సుపరిచితుడు అనే పేరుంది. రాంరెడ్డికి పీసీసీ ప్రెసిడెంట్‌రేవంత్ రెడ్డి ఆశీస్సులు కూడా ఉన్నప్పటికీ ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని ఎదుర్కొనే చరిష్మా లేదనే వాదనలు నియోజకవర్గ ప్రజలు వినిపిస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నేత, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే టికెట్‌ఆశిస్తున్న రంగారెడ్డి , రాంరెడ్డికి స్వయాన అన్న కావడంతో కాంగ్రెస్‌పార్టీ ఉదయ్‌పూర్‌డిక్లరేషన్‌ప్రకారం.. ఒకే కుటుంబంలో ఇద్దరికీ టికెట్లు ఇవ్వరని కూడా కాంగ్రెస్‌నాయకులు చెప్తున్నారు.

**జక్కిడి ప్రభాకర్‌రెడ్డి సీనియర్‌లీడర్.. కానీ కార్పొరేటర్‌గా గెలవలేదనే అపవాదు..**

జక్కిడి ప్రభాకర్‌రెడ్డికి రాజకీయానుభవం ఉన్నా... అది ఒక ఎమ్మెల్యేగా గెలిచేంత లేదని వాదన వినిపిస్తోంది. నియోజకవర్గంలో స్థానికుడు, సీనియర్‌లీడరే అయినా.. కనీసం కార్పొరేటర్ గా గెలవ లేకపోయారనే అపవాదు ఉంది. 1988 లోనే ఆయన ఎల్బీనగర్ మున్సిపాలిటీ ఏడో వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం మన్సూరాబాద్ కార్పొరేటర్‌పదవికి 3 సార్లు పోటీ చేసినా.. ఒక్కసారి కూడా గెలవ లేకపోయారు. ఇటీవల నియోజకవర్గంలో ఆయన ప్రజా చైతన్య యాత్ర పేరుతో పాదయాత్ర చేసినా.. ప్రజల నుంచి ఊహించినంత స్పందన రాలేదు. కనీసం టికెట్‌విషయంలో తామంతా ఒక్కటే అంటున్న లీడర్లలో కూడా ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలుస్తోంది. 'నామ్‌కే వాస్తేగా తిరిగాం తప్పా.. ప్రజల నుంచి ఆశించిన మేర స్పందన రాలేదు' అని కింది స్థాయి కాంగ్రెస్ లీడర్లు చెప్తున్నారు. ఏదేమైనా సుధీర్‌రెడ్డిని ఢీకొని గెలిచే బలం, బలగం జక్కిడి కి లేదని నియోజకవర్గ ప్రజలు చెప్తున్నారు.

**దర్పల్లి యువ నాయకుడైనా.. డివిజన్‌స్థాయి లీడరే..!**

సుధీర్‌రెడ్డి అనుచరుడిగా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీలో తక్కువ సమయంలో మంచి నాయకుడిగా ఎదిగారు. సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆయన పార్టీ మారి బీఆర్‌ఎస్‌లోకి వెళ్లినా.. రాజశేఖర్‌రెడ్డి వెళ్లలేదు. అప్పటి నుంచి ఆయన క్రమంగా పీసీసీ చీఫ్‌రేవంత్‌రెడ్డికి దగ్గరయ్యారు. లింగోజి గూడ కార్పొరేటర్ పదవికి రెండు పర్యాయాలు పోటీ చేసి ఓడిపోయినా.. మూడోసారి జరిగిన బైఎలక్షన్‌లో గెలుపొందారు. లింగోజిగూడలో మంచి నేతగా పేరు తెచ్చుకున్నారు. కానీ ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గ స్థాయి లీడర్ కాదని వాదన వినిపిస్తోంది. ఇటీవల సుధీర్‌రెడ్డిపై వరుస కామెంట్లతో హీట్‌పెంచినా.. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేయగల సమర్థత లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## మిద్దెల జితేందర్‌అంటే ఎవరు?

రాష్ట్ర కేబుల్‌సంఘం అధ్యక్షుడైన మిద్దెల జితేందర్‌తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా మిద్దెల జితేందర్ ఇటీవల నియామకమయ్యారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పునర్ వైభవం తెస్తామంటూ స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. ఆయన కూడా తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు. ఆయనెవరో కూడా తమకు తెలియదని, పేరు కూడా వినలేదని నియోజకవర్గంలో చాలా మంది చెప్పడం గమనార్హం. అలాగే సూదిని మహేందర్‌తదితర లీడర్ల పరిస్థితి కూడా ఇలానే ఉంది.





# ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు

- మన ఊరు మన బడి ద్వారా విప్లవాత్మక మార్పులు
- గ్రామాల మధ్య అనుసంధాన బ్రిడ్జిలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.3 కోట్ల 56 లక్షల విలువైన పనులకు ప్రారంభోత్సవం

**పటాన్ చెరువిశాలభారతి :** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పించడంతో పాటు, మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి, చిట్కుల్ గ్రామం నుండి లక్డారం గ్రామాలను అనుసంధానిస్తూ నిర్మించిన బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు. మొత్తం మూడు కోట్ల 56 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు, వైద్యంతో పాటు విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రతి పాఠశాలలో తెలుగుతోపాటు ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. దీంతో పాటు మన ఊరు మనబడి ద్వారా ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించమని ఇందుకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా మొదటి విడతగా ఎంపిక చేసిన 55 పాఠశాలల్లో పనులు పూర్తయినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీలు మంజుల శ్రీశైలం యాదవ్, మాధవి నరేందర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంఈఓ రాథోడ్, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకటరెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్ మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

- దేశ ప్రధాని పాలమూరుకు వస్తే తప్పా..?
- మోదీ అంటే "కేటీఆర్" కు అంత భయమెందుకు..?
- బిజెపి రాష్ట్ర యువ నాయకుడు ఏపీ మిథున్ రెడ్డి ఆగ్రహం



**షాద్ నగర్,విశాలభారతి:**కల్వకుంట్ల కుటుంబానికి అసహనం ఎక్కువైందని, ఒక దేశ ప్రధాని మోడీ పాలమూరు జిల్లాకు వస్తానంటే మంత్రి కేటీఆర్ కు అంత భయం ఎందుకో ప్రజలకు అర్థం అవుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏపీ మిథున్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఒక్క గ్రూప్ వన్ పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేదని విమర్శించారు. ప్రధాని మోదీ మీద కల్వకుంట్ల కుటుంబ సభ్యులు అక్కసు వెళ్ళగక్కుతున్నారని, ఎన్డీయే హయాంలో మూడు రాష్ట్రాల ఏర్పాటులో ప్రజలకు నష్టం జరగలేదని అన్నారు. కృష్ణ జలాల వాటా కోసం మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. పాలమూరు ప్రజలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందని, నార్లపల్లి రిజర్వాయర్ వద్ద ఒక్క మోటార్ మాత్రమే ప్రారంభించి రంగుల సినిమాలు చూపిస్తున్నారని మిథున్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టులను అడ్డం పెట్టుకొని కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు. మీ నాయన పాలమూరు ఎంపీగా ఉండి ఏం ఒరగ పెట్టారని కేటీఆర్ ను పత్రిక ముఖంగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లీకుల ప్రభుత్వం లిక్కర్ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. దళితున్ని లేదా బీసీ వ్యక్తిని బీఆర్ఎస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రిని చేస్తారా?అని కేటీఆర్ ను ఆయన ప్రశ్నించారు. కమీషన్ల కోసమే బీసీ బంధు ఇస్తున్నారని, దళిత బందుకు రూ. 10 లక్షలు ఇస్తే.. బీసీ బంధుకు లక్ష రూపాయలు మాత్రమేనా? అని నిలదీశారు. బీసీ సబ్ ప్లాన్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. గవర్నర్ విషయంలో పోటీ పడి విమర్శలు చేస్తున్నారని, ఎమ్మెల్సీగా సిఫార్సు చేసిన వారు ఆర్టికల్ ప్రకారం అనర్హులని మిథున్ వ్యాఖ్యానించారు. ఒక దేశ ప్రధాని హోదాలో దేశంలో ప్రధాని మోడీ ఎక్కడికైనా తిరుగువచ్చని హితబోధ చేశారు. నిన్న మొన్న జాతీయ పార్టీగా ప్రకటించిన టిఆర్ఎస్ మహారాష్ట్రలో ఆంధ్రప్రదేశ్లో సభలు సమావేశాలు ఎందుకో పెడుతుందో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. అర్థం పర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్ ను మరోసారి పాలమూరుకు వస్తే బిజెపి కార్యకర్తలు తరిమికొడతారని హెచ్చరించారు.

# అలరించిన బాల కవి సమ్మేళనం



**హైదరాబాద్,విశాల భారతి:** డాక్టర్ కొండూరు హరి నారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెల్లూరు జాకీర్ హుస్సేన్ నగర్ లోని ఎస్.వి.ఆర్. హైస్కూల్ లో నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల పద్మభూషణ్ గుర్రం జాషువా 128వ జయంతి సందర్భంగా 'బాల కవి సమ్మేళనం' ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు హాజరై మాట్లాడారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతకు వెలికి తీసే విధంగా కవి సమ్మేళనం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. అనంతరం 30 మంది బాల కవులకు సర్టిఫికేట్, మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు, ట్రస్టు సెక్రెటరి కె.మురళీమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను ఆగం చేస్తే ఊరుకోం

- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్ హెచ్చరిక
- షాద్ నగర్ తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీల వంటావార్పు.

**షాద్ నగర్,విశాలభారతి:** అంగన్వాడీలు తాము చేస్తున్న కష్టానికి న్యాయంగా తమ హక్కు అడిగితే ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిందని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్వాడీల "వంటావార్పు" ఆందోళన కార్యక్రమానికి వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మెలో తమ సత్తా చాటుతున్నారని వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. నేడు సబ్బండ వర్గాలకు ద్రోహం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ఉద్యోగస్తులను ప్రభుత్వం మోసం చేస్తుందని వీరి మోసాలను బయటపెడతామని అన్నారు.

అంగన్వాడీలను ఆదుకోకపోతే ఖబర్దార్ అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేత ఎన్ రాజు, శ్రీనునాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామగ్రామాన ఆలుగడ్డ ప్రచారం

- 400 వాహనాలతో అన్ని గ్రామాల్లో ఒకే రోజు వినూత్న ప్రచారం
- భారీ ఎత్తున కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం
- టీపిసిసి సెక్రెటరీ ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్.



**షాద్ నగర్,విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలపై ఇంటింటా ప్రచారం మొదలు పెట్టామని టీపిసిసి సెక్రెటరీ అలుగడ్డ ప్రవీణ్ యాదవ్ స్పష్టం చేశారు. ఇందుకోసం షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రచారం నిర్వహించామన్నారు.ఈసందర్భంగా ప్రవీణ్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పథకాల ప్రచారాన్ని మొదలు పెట్టినట్లు ఆయన తెలిపారు. ఒక్కరోజులోనే అన్ని గ్రామాల్లో ఏకకాలంలో ఇంటింటికి కాంగ్రెస్ పథకాలను వివరించేందుకు సుమారు 400 వాహనాలు ఇతర మెటీరియల్ తో ఇంటింటి ప్రచారం కనివిని ఎరుగని రీతిలో ప్రచారం చేశామన్నారు. మహిళలకు ప్రతీ నెల రూ.2,500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతులకు ఏటా రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, పంటకు రూ.500 బోనస్, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇళ్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. నెలకు రూ.4 వేల పింఛన్, రూ.10 లక్షల ఆరోగ్యబీమా, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్లు నెలకొల్పుతామని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చా





# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తాం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బాపూజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను, ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని సొంత నిధులతో బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొనియాడారు. తొలి దశ మలిదశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, పద్మశాలి సంఘం చైర్మన్ రాజమల్లయ్య, అధ్యక్షులు వేముల రమేష్, ప్రతినిధులు రఘు రాములు, మధు, అర్జున్, లక్ష్మణ్, ప్రభు, శ్రీరామ్ అశోక్, గీత శేకర్, నాగరాజు, ప్రసాద్, చంద్ర మౌళి, పశుపతి, కుమార్, సంతోష్, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల,గోపనపల్లిలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల నుండి గోపన్ పల్లి చౌరస్తా వరకు ప్రధాన రహదారి లో రూ.కోటి అంచనా వ్యయం తో నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డు డివైడర్ (విభాగిని) పై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ( విభాగీ వీధి దీపాలను ) ను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబాలతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగండ్ల నుండి గోపన్ పల్లి చౌరస్తా వరకు రోడ్డు డివైడర్ పై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు.వీధి దీపాల ఏర్పాటుతో రోడ్డు పై వెళ్లే వాహనాలకు చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.నల్లగండ్ల నుండి గోపన్ పల్లి చౌరస్తా వరకు ప్రధాన రహదారి కొత్త శోభ సంతరించుకుందని,విధి దీపాల వెలుగులు,ప్రకాశవంతమైన కాంతులు కాలనీల్లో విరాజిల్లుతున్నయన్నారు.రాత్రి సమయంలో వాహన దారులకు,పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయని,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అగ్రగామిగా తీర్చిదద్దడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ డీఈ మల్లికార్జున్ గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నం రాజు, జంగయ్య యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, ప్రసాద్,మల్లేష్,వినోద్,శంకరి రాజు ముదిరాజ్,నాగపూరి అశోక్, జగదీశ్,రమేష్ గౌడ్, సురేష్,రమణ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రామారావు,ఆకుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రతి అడుగు ప్రజల కోసమే

- **ప్రతి నిమిషం ప్రజా సేవకే అంకితం**
- **కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మా ప్రతి అడుగు ప్రజల సంక్షేమమం,అభివృద్ధి కోసం, ప్రజా సేవకే అంకితమని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. బుధవారం తన సోదరుడు సాయిరాం యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు ఈ మేరకు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ముఖ్య నాయకులు,సన్నిహితులు, బంధువులు,కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య బుధవారం అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేతలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రఘునాథ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



# సహకార సంఘం బలోపేతానికి కృషిచేద్దాం..

- **సమాచారం కోసం త్వరలో ప్రత్యేక ఫోన్ నెంబర్.**
- **కొత్తపేట పిఏసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** మండలంలోని రైతుల విస్తృత ప్రయోజనాలే లక్ష్యంగా కొత్తపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతానికి అందరం సమిష్టిగా కృషిచేద్దామని కొత్తపేట పిఏసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్ కోరారు. బుధవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కొత్తపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మందకొడిగా ఉన్న సహకార రంగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆలోచన చేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. గత పాలకుల నిర్ణయాలు వల్ల సహకార రంగం గాడి తప్పిందని, తెలంగాణ వచ్చిన తర్వాత మళ్లీ ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు.రైతులకు అవసరమైన డైరీ, షిప్, పౌల్ట్రీ తదితరలోన్లు అందిస్తున్నామన్నారు. రైతులకు సమాచారం అందుబాటులో ఉంచేందుకు త్వరలో ఒక ప్రత్యేక ఫోన్ నెంబర్ ను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం సింగిల్ విండోలలో రైతులు యూరియా మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. మిగతా ఎరువులు కూడా కొనుగోలు చేయాలన్నారు. సిబ్బంది కొరత వల్ల కొంత విస్తృతంగా సేవలు అందించలేకపోతున్నాం.త్వరలోనే అన్ని సమస్యలు అధిగమించి ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తామన్నారు.అంతకు ముందు పిఏసిఎస్ సిఈఓ అనీల్ వార్షిక నివేదికను సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, డైరెక్టర్ లు మధుసూదన్ గౌడ్,మఠం చంద్రశేఖర్, పల్లాటి కృష్ణయ్య, కిష్ట్యా నాయక్, బాలకృష్ణ యాదవ్,మండల కోఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, సర్పంచ్ లు నవీన్ కుమార్, కృష్ణయ్య, రాములు నాయక్, ఎంపీటీసీలు మల్లేష్ యాదవ్,నాగిళ్ళ యాదయ్య,నాయకులు ప్రభాకర్ రెడ్డి, యాదగిరి రావు, పిఏసిఎస్ సిఈఓ అనీల్, సిబ్బంది శ్రీకాంత్, వెంకటేష్, రాఘవేందర్, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# కుల రహిత సమాజ ఆకాంక్షే పాల్కురికి వీరశైవ లక్ష్యం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** పాల్కురికి సోమనాథుని జన్మస్థలం,కులం విషయంలో అనేక చర్చోపచర్చలు జరిగాయనీ,కాలు రహిత సమాజాన్ని ఆకాంక్షించడమే ఆయన లక్ష్యమని హెచ్ సి యు తెలుగు ఆచార్యులు పిల్లలమర్రి రాములు అన్నారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం,నెల్లూరు వారి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అంతర్జాలం ద్వారా ఆచార్య మాడభూషి సంపత్కుమార్ అధ్యక్షతన ఆచార్య పిల్లలమర్రి రాములు 'పాల్కురికి సోమన బసవపురాణం,వైశిష్ట్యం'అనే అంశంపై ప్రసంగించారు. పాల్కురికి సోమనాథుడు తెలంగాణ ప్రాంతానికి చెందినవారనీ,ఆయన శివారాధన చేసే స్వర్ణకారుని కులానికి చెందినవారనీ పరిశోధకులు వెల్చేరు నారాయణరావు అన్నారని వివరించారు.దీనికి ప్రధాన కారణం బ్రాహ్మణ వ్యతిరేక భావాలు బసవపురాణంలో కనిపిస్తాయని సోదాహరణంగా వివరించారు.పాల్కురికి సోమనాథుడే స్వయంగా తనకు కులం లేదన్నాడనీ, పార్వతీ పరమేశ్వరులే తన తల్లిదండ్రులని,ఆయన వీరశైవ సంప్రదాయమే అనుసరించాడనీ ,అది కుల రహిత సమాజం కోసం కృషి చేశాడనీ ఆచార్య పిల్లలమర్రి రాములు వ్యాఖ్యానించారు. బసవపురాణంలో బసవేశ్వరుని వీరశైవ ప్రచారంలో గల అభ్యుదయ భావాలను సోదాహరణంగా వివరించారు. బసవేశ్వరుడు బిజ్జలుని ఆస్థానంలో ఉన్నా,ఆ సంస్థానంలో ఖజానాను మత ప్రచారానికి ఉపయోగిస్తున్నారని కొండెములు చెప్పినా,అది నిజం కాదని బిజ్జలుని తెలుసుకుంటాడని, బసవపురాణంలో వివిధ అంశాలను ఆచార్య పిల్లలమర్రి రాములు వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం రీసెర్చ్ ఫెలోలు డా.కె.రమేశ్, డా.కె.రవి, డా.ఈతకోట ఈశ్వరరావు, డా.నూనావత్ రాంబాబు, డా.కొంకే గౌరీశ్వరరావు, పరిశోధకులు పాల్గొన్నారు.



# మోసాలకు పాల్పడితే కఠినచర్యలు

**షాద్ నగర్,విశాలభారతి:** వ్యాపారులు వినియోగదారులను మోసం చేస్తే కఠినచర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా తూనికల, కొలతల సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రావు హెచ్చరించారు. బుధవారం మండలకేంద్రంలోని దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఐదుమంది వ్యాపారులపై కేసులు పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు వస్తువు కొనేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే ఫిర్యాదు చేయాలని ఆయన వినియోగదారులకు సూచించారు. మండలకేంద్రంలోని అయ్యంగార్ బేకరీ నిర్వాహకులు ఎంఆర్పి కంటే ఎక్కువ రేటు విక్రయించినందుకు వినియోగదారుడు ఆన్లైన్లో ఫిర్యాదు చేసినందుకు దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వినియోగదారులను తూకంలో వస్తువు ధరలో మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.





# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం

**మేయర్ జక్కా వెంకట్ రెడ్డి.**

**మేడిపల్లి,విశాలభారతి:** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మేడిపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమరవీరుల స్థూపం వద్ద జరిగిన వేడుకలలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన ఉద్యమకారులు, స్వరాష్ట్రంకోసం మంత్రి పదవిని సైతం తృణపాయంగా వదిలేసిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రతీ ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బచ్చ రాజు, కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మేడిపల్లి పద్మశాలి సంగం అధ్యక్షులు రుద్ర పాపయ్య,కార్యదర్శి వెంకటేశం, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, యాసారం మహేష్, జావీద్ ఖాన్, మనోరంజన్ రెడ్డి, నిర్మల, ప్రశాంత్, పద్మశాలి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్**

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలో ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన పలువురు బిజెపి, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. వందల కోట్ల రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని, ప్రజలు అభివృద్ధి పనుల వల్ల సంతృప్తిగా ఉన్నారని అన్నారు. దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వానికి సహకారం అందిస్తే ప్రజా సహకారంతో మరింత గణనీయమైన అభివృద్ధిని సాధిస్తామని అన్నారు.

# డ్రైనేజీ పైప్లైన్ పనులకు శంకుస్థాపన

**పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గారికి ఎప్పుడుగానీ అన్నారు.భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీ రూ. 60 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(యుజిడి) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని,పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు కార్పొరేటర్లు,మా దృష్టికి తెచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో చర్యలు చేపట్టి పరిష్కరిస్తున్నామన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ కి ఒక



కిలో మిటర్ చొప్పున భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులు మంజూరయ్యాయన్నారు. అందులో భాగంగా ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.అత్యవసరం ఉన్నచోట,నిత్యం డ్రైనేజీలు పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ఆయన తెలియచేశారు.ఏ చిన్న సమస్య అయిన మా దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్ర ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అధికారులు డీఈ రమేష్,ఏఈ రమేష్,జలమండలి మేనేజర్ సుబ్రమణ్యం,మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్,నాగమణి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, ఎంఐజీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ ముదిరాజ్, మహిళ అధ్యక్షురాలు జ్యోతి, వార్డ్ మెంబర్ తిలావత్, నాయకులు సంపత్ గౌడ్,కుమార్,చిన్న,మనీ, అద్నాన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి సారు

- 7ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా.?
- నిమ్మకు నీరెత్తినట్టు రెవెన్యూ అధికారులు తీరు
- భూ బకాసురుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి - ఎంపిటిసి



**శామీర్ పేట్, విశాలభారతి:**మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలంలోని బొమ్మరాశి పెట్ గ్రామంలో సర్వేనెంబర్ 416/ఇ/అ లో గల 7 ఏకరాల 19 గుంటల ప్రభుత్వ భూమిని కాపాడండి అని ఎంపిటిసి ఇందిరా అధికారులని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఇందిరా మాట్లాడుతూ లియోనియా రిసార్ట్ లో సర్వే నంబర్ 416/ఈ/ఆ లో గల ప్రభుత్వ స్థలం కాపాడేందుకు 7 ఎకరాల 19 గుంటల అన్యాక్రాంతం భూమిని భూ కబ్జా కోరుల నుండి కాపాడేందుకు ప్రయాస పడుతుంటే దానిని ఏమాత్రం లెక్కచేయకుండా భూ కబ్జాలకు పాల్పడుతూ యదేచ్చగా నిర్మాణాలు చేపడుతూ పోతున్నారు. భూకబ్జా కోరుల పాలవుతుంటే దానిని కాపాడేందుకు గత సంవత్సరం నుంచి ఫిర్యాదులు చేస్తూనే ఉన్నప్పటికీ ఏ అధికారి కూడా దానిపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడేంతవరకు నేను ఫిర్యాదు చేస్తూనే ఉంటాను అప్పటిదాకా ఊరుకునే ప్రసక్తే లేదు అన్నారు.





# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

**అల్వాల్ ,విశాలభారతి:** అల్వాల్ సర్కుల్ 135 వెంకటాపురం డివిజన్ పరిధిలో జోష్ నగర్ ఒక లక్ష రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన సబితా అనిల్ కిషోర్ కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆమె అధికారులను కోరారు. ఇందులో పాల్గొన్నవారు హెచ్ ఎం డబ్ల్యు డిప్యూటీ జనరల్ మేనేజర్ మల్లికార్జున్ సాంబయ్య శేఖర్ కాలనీవాసులు విజయ్ కుమార్ శ్యాం ప్రసాద్ రాజు ప్రసాద్ తిరుమలరావు ప్రహల్లాద సుబ్బలక్ష్మి శ్రీనివాస్ శేఖర్ శీను టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలి

**ఘనంగా ఎడ్యుకేషన్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం**




**ఓయూ,విశాలభారతి:** ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ పూర్వ విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల సమ్మేళన కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో బిఈడి,ఎంఈడి ,బిఈడి స్పెషల్ మరియు పీజీ డిప్లమో ఈసీఈ కోర్సుల నుంచి ఉత్తీర్ణులైన ఎంతోమంది విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ఈ కాలేజీ తో వారికి ఉన్న అనుబంధం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అయిన డాక్టర్ వాణి మాట్లాడుతూ. ఒక కళాశాల యొక్క అభివృద్ధి మరియు అభ్యున్నతి తెలుసుకోవాలి అంటే ఆ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల గురించి తెలిస్తే సరిపోతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఇందిరా మాట్లాడుతూ. పూర్వ ఈ కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. కళాశాలతో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. వారి యొక్క అభ్యున్నతికి కళాశాల ఏ విధంగా తోడ్పాటు ఇవ్వాలని కోరారు. కళాశాల అభివృద్ధి కి కృషి చేయాలని, కళాశాల ప్రగతిని పెంపొందించి దానికి సహకారాన్ని అందించాలన్నారు.

పూర్వ విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధి కొరకు వారి వంతు కృషిని చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన డాక్టర్ గీత, చిత్రా పరమేశ్వరన్, డాక్టర్ జ్యోతి విక్టోరియా, కవిత, అశ్విని ,కమల ,రత్నమాల , షీలా, డాక్టర్ పి కృష్ణవేణి , కవిత, స్వర్ణవాణి మొదలగు వారు పాల్గొన్నారు. డాక్టర్ నీరజ రోహిణి భాగ్యలక్ష్మి తబసు కార్యక్రమాలలో పాల్గొ పాల్గొని మరి అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా గత అనుభవాలు జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.



# ఎరుకల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **ఎరుకల సంక్షేమం భవనానికి వెయ్యి గజాల స్థలం కేటాయింపు**

**పటాన్ చెరువిశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని ఎరుకల కులస్థుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ఎరుకల సంక్షేమ సంఘం సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎరుకల సంక్షేమానికి సీఎం కేసీఆర్ 60 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని ఎనిమిది సొసైటీలకు పందుల పెంపకం కోసం త్వరలోనే స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా బీరంగూడ గుట్టపై ఎరుకల కులస్తుల కోసం 1000 గజాలు కేటాయించి, ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ అర్హులైన ఎరుకలకు ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. ఎరుకల సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ ను శాసనమండలికి సీఎం కేసీఆర్ ప్రతిపాదించడం జరిగిందనీ, త్వరలోనే ఆమోదం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.






# అంగరంగ వైభవంగా గణపతి వేడుకలు

**నిత్యం 4 వేల మంది కి అన్నదానం**

**విశేషం ఆకకట్టుకుంటున్న మహాహారతి**

**ఓయూ,విశాలభారతి:** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని సికింద్రాబాద్ చిలకలగూడా మున్సిపల్ మైదానంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టేడ్ ఎమ్మెల్యే బండపల్లి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా మండపంలో మహా గణపతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు వర్గీల్ పండితులచే శాస్త్రీయంగా లక్ష పుష్పార్చన, మహా గణపతి హోమం, నవగ్రహ హోమం, కుంకుమార్చన, మహాలక్ష్మీ హోమం, సుబ్రమణ్య హోమం, చండి కాపారమేశ్వర హోమం, రుద్రాభిషేకం, లక్షఫల నివేదన లాంటి పూజలు జరుపుతున్నారు.

ఈ సందర్భంగా బండపల్లి సతీష్ మాట్లాడుతూ. ప్రతితోజు మహా మండపం వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు అన్నదాన కార్యక్రమం చేపడుతుమన్నాము, నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడిని నిమజ్జనం అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. లోకాకళ్యాణార్థం మొదటిసారి గణపతి లడ్డును వేలం వేయబోతున్నాం, నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అధినాయకుడు గణనాదుడి చేతిలోని అమూల్య ప్రసాదం లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్న వారికి విగ్నాలు తొలగిపోయి సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, కీర్తిప్రతిష్ఠలు పొందుతారని హిందువుల ప్రగాఢ విశ్వాసమని పేర్కొన్నారు. ఎంతో మహిమలు కలదని, అంతా మంచే జరుగుతుందని నమ్మకంతో లడ్డుకి భక్తుల్లో నమ్మకం పెరిగింది, లడ్డు దక్కించుకున్న వారి ఇంట్లో సిరిసంపదలు విరజిల్లుతాయని, పసిడి పంటలు పండుతాయని భక్తుల్లో విశ్వాసం పెరిగింది అని తెలిపారు.

లడ్డు కోసం పోటీపడుతున్న వారి దరఖాస్తులను ముందుగా స్వీకరిస్తాము, నిమజ్జనం నాడు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు అప్లికేషన్ల స్వీకరణ ఉంటుంది. అనంతరం అశేష భక్త జనం సమక్షంలో లడ్డు వేలం పాట రూ. 1,116 లతో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గణేష్ లడ్డు వేలంపాట ద్వారా వచ్చిన డబ్బు సేవా కార్యక్రమాలకు ఖర్చు పెడతానని బండపల్లి వెల్లడించారు. అమృతతుల్యమైన ఈ లడ్డును సొంతం చేసుకోడానికి పెద్దఎత్తున పోటీ ఉంటుందని ఈ కార్యక్రమాన్ని వీక్షించడంతో పాటు దేవదేవుడి ఆశీస్సులు పొందడానికి తరలి రావాలని ప్రజలు, భక్తులకు పిలుపునిచ్చారు. గణేశ్ నిమజ్జనం అంగరంగ వైభవంగా జరుగుతోంది. చివరి రోజు మహాగణపతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివస్తారు, సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే గణనాథుని శోభాయాత్ర.. భక్తుల కోలాహలం మధ్య సందడిగా కొనసాగింది, ట్యాంక్‌బండ్‌పై తుదిపూజల అనంతరం మహాగణపతి నిమజ్జన ప్రక్రియ పూర్తవుతుంది అని బండపల్లి తెలిపారు.



# ఓయూలో ఘనంగా బాపూజీ జయంతి

**ఓయూ,విశాలభారతి:** కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ, జయంతి వేడుకలు ఓయూ జేఏసీ నాయకులు కుకుడాల బాల కృష్ణ నేత, ఎనుగంటి రాజునేత ఆధ్వర్యంలో బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బాపూజీ మూడు తరాల ఉద్యమ నాయకుడని, భారత స్వతంత్ర ఉద్యమంలో ఆయన కృషి ఎనలేనిదని గుర్తు చేసుకున్నారు. వందేమాతర ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, సహకార ఉద్యమం ఇలాంటి ఎన్నో ఉద్యమాలలో ముందుండి నడిపించిన గొప్ప పోరాట యోధుడు అని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. మాజీ మంత్రిగా, ఎమ్మెల్యేగా, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్గా ఎన్నో పదవులు వరించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితేనే మన బాధలు కష్టాలు తొలగిపోతాయని బలంగా నమ్మి అందుకోసమే నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు బాపూజీ అని తెలిపారు. నిజాం రజాకారులకు వ్యతిరేకంగా అనేకమైన పోరాటాలకు రూపకల్పన చేసిన వ్యక్తి బాపూజీ అని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో 97 సంవత్సరాల వయసులో ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి తన యొక్క ఆకాంక్షను తెలిపిన గొప్ప పోరాటయోధుడు బాపూజీ అని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, ఆయన పేరిట బాపూజీ మెమోరియల్ అవార్డును ప్రతి సంవత్సరం బహుకరించే సంప్రదాయాన్ని నెలకొల్పాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొ, తాటికొండ రాజయ్య నాయకులు నగేష్, నరేష్‌చారి విద్యార్థులు మహేష్, మనోహర్, చాణుక్య రాహుల్ చైతన్య, మధు, పాల్గొన్నారు.

# బిఎస్ఎఫ్ 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**బోరెల్లి సురేష్**

**ఓయూ,విశాలభారతి:** బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన సభని విజయవంతం చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్(BSF) రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ పిలుపునిచ్చారు.బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బిఎస్ఎఫ్ 17వ వార్షికోత్సవ గోడపత్రికను కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. అనంతరం బోరెల్లి సురేష్ మాట్లాడుతూ. "నేడు జరిగే 17వ ఆవిర్భావ దినోత్సవ సభకు ముఖ్య అతిథులుగా బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరవుతారని అన్నారు. అదేవిధంగా ఈ సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ అధ్యక్షులు వలిగొండ నరసింహ,బి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు చెవుల కిషన్ ,బాలస్వామి, దేవరకొండ నరేష్, కల్వకుర్తి శ్రీశైలం, పవన్, గోవిక్ , అరుణ్ నెహ్రూ, వినయ్, శ్రావణ్ పాల్గొన్నారు.







# మంత్రి పేరుతో భూకబ్జాలు

- అధికారుల కళ్ళు కప్పి 22 గజాల స్థలం కబ్జా
- కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు
- తన వెనుక మంత్రి ఉన్నదంటు

**అల్వాల్,విశాలభారతి:** కన్నాజిగూడ లోని శివన గర్ కాలనీ లో ఓ ఘనుడు 88 గజాల స్థలాన్ని వి క్రయించాడు. ఆ స్థలం పక్కనే ఉన్న ఖాళీ స్థలంపై కన్నేసిన యజమాని 22 గజాల ఆ స్థలాన్ని కాజే యాలని ఉద్దేశంతో 120 గజాలలో ఇల్లు నిర్మాణం చేస్తున్నాడు. స్థానికులు వెళ్లి ప్రశ్నించగా ఈ ఇల్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ వాళ్ళ అన్న తలసాని శంకర్ యాదవ్ ది అని చెబుతూ మార్కెట్లో హల్ చల్ చేస్తున్నాడు. అటువైపు ఏ అధికారి కూడా కన్నెత్తి చూడని వైనం.రాజకీయ నాయకుల పేర్లు చెబుతూ ఖాళీ స్థలాలను కబ్జా చేస్తూ ఇళ్ల నిర్మానా లను పూర్తిచేసి అనంతరం ఇల్లుని అమ్మేసి మరొ కచోట ఇలాగే ఇల్లు నిర్మిస్తూ కోట్ల రూపాయలు గడిస్తూనరనీ స్థానికులు చుట్టుపక్కల ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఇలాంటి అక్రమ ని ర్మాణాలకు కారణం అధికారుల నిర్లక్ష్యమే ముఖ్య కారణని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 88 గజాల లోపు ఉన్న స్థలాలకు పర్మిషన్ తోటి ఎలాంటి సంబంధాలు ఉండవా ఎలాంటి పర్మిషన్ తీసు కోకుండా ఇలా కూడా ఇల్లు నిర్మాణం చేయవచ్చా అని అధికారుల తీరుని ఎండగడుతున్నారు.ఇలా రాజకీయ నాయకుల పేర్లు చెబుతూ అక్రమ కట్ట డాలను నిర్మించుకొంటూ పోతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గణనాథుల పూజల్లో టీపీసీసీ నేతలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్ రెడ్డి రంగారెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**విశాల భారతి, హైదరాబాద్:** ఇబ్రహీం పట్నం నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం టీపీసీసీ నేతలు మల్ రెడ్డి రంగారెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి గణనాథుని పూజలో పాల్గొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇంజాపూర్ ఇందిరమ్మ కాలనీ , పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం..పెద్ద అంబర్ పేట, తట్టి అన్నారం, హౌసింగ్ బోర్డ్ కాలనీ తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూ దన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు పసుల రాజేందర్ ముదిరాజ్, పండుగల జయశ్రీ రాజు, దేవిడి వేణుగోపాల్ రెడ్డి, కందాడి అనుపమ సుప్రసేనారెడ్డి తో పాటు కోఆప్షన్ సభ్యులు శంకరయ్య గౌడ్.. తో పాటు స్థానిక కాంగ్రెస్ , యూత్కాంగ్రెస్ , ఎన్ఎస్యూఐ నాయకులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.







పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19th డివిజన్లో బ్యాంక్ కాలనీ గణపతి పూజలో పాల్గొన్న ముఖ్య అతిథులు డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్వాల్ దేవేందర్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు



# బీసీ సీఎం సాధించడమే కొండా లక్ష్మణ్ బాపూజీకి మనమందించే ఘనమైన నివాళి

**తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్**

**ఓయూ,విశాలభారతి:** తెలంగాణకు తొలి బీసీ ముఖ్యమంత్రిని సాధించడమే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి మన అందించే ఘనమైన నివాళి అని తెలంగాణ బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్ పిలుపు ఇచ్చారు.బుధవారం తన కార్యాల యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్లో జరిగే ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీలు ఐక్యమై మైనార్టీ లైన రెడ్డి వెలమలను కాకుండా తెలంగాణలో మెజార్టీ ప్రజలైన బీసీ ముఖ్య మంత్రిని సాధించడానికి తెలంగాణ ఉమ్మడి జిల్లాలో తెలంగాణలో సామాజిక న్యాయం బీసీ ముఖ్యమంత్రి సాధన సదస్సులు నిర్వహిస్తున్నా మని ఈనెల 30న కరీంనగర్ జిల్లా కేంద్రమైన రెవిన్యూ గార్డెన్స్ లో జరిగే సదస్సును విజయవం తం చేయాల్సిందిగా ఆయన కోరారు .ఆచార్య జయశంకర్ కోదండరామిరెడ్డిలు భౌగోళిక తెలంగాణ కోసం కృషి చేస్తే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బహుజన తెలంగాణ కోసం తన జీవితకాలం పోరాటం చేశారని తెలంగాణలోని 93% ఉన్న ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ లైన బహు జనులు ఆయన పోరాటాల స్పూర్తితో 2023 లో తెలంగాణకు తొలి బీసీ ముఖ్యమంత్రిని సా ధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి ముఖ్యమంత్రి సాధన సమితి కో కన్వీనర్ తెలంగాణ హైకోర్టు న్యాయవాది, పోలేపాక చంద్రకళ ,ఓయు ఉర్దూ విభాగం స్కాలర్ రఫీ పాల్గొన్నారు.




# 'వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజా ల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలే ఖనం పోటీలు నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్ష న్, ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా పోటీలు నిర్వహించినట్లు కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. చెత్తతో సంపద సృష్టి అనే అంశంపై వ్యాసరచన, చెత్తలోని రకాలు అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానో పాధ్యాయులు రాందాసు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్కుమార్ పాల్గొన్నారు.

# 'అభివృద్ధే ధ్యేయం'



**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయం జాల్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నామని పురపాలిక వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్రాజ్గౌడ్ అన్నారు. సాయిప్రియనగర్ ఫేజ్ 1, ఫేజ్ 2 కాలనీల్లో కరెంట్ ట్రాన్స్ఫార్మర్ను హరితాధన్రా జ్గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదయ్యగౌడ్, మున్య నాయక్, లక్పతి నాయక్, భాస్కర్, బ్రహ్మాచారి, చంద్రశేఖర్ రావు, రమేష్, శంకర్నాయక్, శంకరాచారి, రాములు, రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.